కవిత అరెస్టు రాజకీయ కుట్రే

- బీఆర్ఎస్ నేతల ఆగ్రహం
- ఇది అప్రజాస్వామికమంటూ మండిపాటు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో రాజకీయ కుట్రలో భాగంగానే ఆమెను అరెస్టు చేశారంటూ మండిపడుతున్నారు. కేసు విచారణలో ఉన్నందున అరెస్ట్ చేయబోమని సుప్రీం కోర్టుకు మాట ఇచ్చి... ఇప్పుడెలా తప్పుతున్నారని ప్రశ్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు రోజే అరెస్టు చేయడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని పేర్కొంటున్నారు. బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్‌ను నైతికంగా దెబ్బ తీసే ప్రయత్నయని, ఇది అప్రజాస్వామికం, అనైతికం, అక్రమమని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్సీ కవిత

కుట్రలాగే అనిపిస్తున్నది

ఆసిఫాబాద్, మార్చి 15 : ఎమ్మెల్సీ కవితపై కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోంది. కేసీఆర్ కుటుంబాన్ని బద్నాం చేసేందుకు ఈడీ ఇతర సంస్థలను అడ్డుపెట్టుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నది. మొదట తనిఖీల కోసం అని చెప్పి వచ్చి.. అప్పటికప్పుడే అరెస్టు చేయడం వెనుక ఏదో కుట్ర దాగి ఉన్నట్లే అనిపిస్తున్నది. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి కుట్రలు చేయడం సరికాదు.

- కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆసిఫాబాద్

అరెస్టు బాధాకరం

ఆసిఫాబాద్, మార్చి 15 : బీజేపీ కావాలనే కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నది. తనిఖీల కోసమని వచ్చి.. ఆ వెంటనే అరెస్టు చేయడాన్ని బట్టి చూస్తే కచ్చితంగా ఏదో కక్షసాధింపు చర్యలాగే కనిపిస్తున్నది. కేంద్రంలో అధికారం ఉందని కవితను అరెస్ట్ చేయించేందుకు ఈడీపై ఒత్తిడి తీసుకు వచ్చినట్లు అనిపిస్తున్నది. ఇది అప్రజాస్వామికం. బాధాకరం. ఎన్నికుట్రలు చేసినా బీజేపీని ప్రజలు నమ్మే స్థితిలో లేరు.

- అరిగెల నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి

తనిఖీలని వచ్చి అరెస్టా?

మంచిర్యాలటౌన్, మార్చి 15 : కేవలం రాజకీయ కుట్రతోనే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారు. ఏడాదిన్నర కిందటే లిక్కర్ స్కాంలో కేవలం సాక్షిగా మాత్రమే పేరును చేర్చారు. ఈ నెల 19న సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగానే తనిఖీల పేరుతో వచ్చి అరెస్టు చేయడం సరికాదు. శనివారం లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ దృష్ట్యా మోదీ సర్కారు సాగిస్తున్న అరాచకంగానే దీనిని భావిస్తున్నాం. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు. మోదీ సర్కారు తగిన మూల్యం చెల్లించక తప్పదు.

- నడిపెల్లి దివాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల

ఆమె నిర్దోషిగా బయటకు వస్తారు

మంచిర్యాలటౌన్, మార్చి 15: ఎమ్మెల్సీ, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత అరెస్టు అప్రజాస్వామికం. ముందుగా ఇంట్లో తనిఖీలు అని చెప్పి వచ్చిన ఈడీ అధికారులు సాయంత్రానికి అరెస్టు వారెంటు జారీ చేయడం వెనుక పెద్ద రాజకీయ కుట్రకోణం దాగి ఉన్నట్లుగానే భావిస్తున్నాం. పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందురోజు అరెస్టు చేయడం వెనుక ఆంతర్యమేమిటి. మహిళ అని కూడా చూడకుండా రాత్రిపూట అరెస్టు చేయడం శోచనీయం. తెలంగాణ సమాజమంతా కవితక్కకు మద్దతుగా నిలుస్తుంది. ఆమె నిర్దోషిగా బయటకు వస్తారన్న నమ్మకం ఉంది.

- గాదెసత్యం, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, మంచిర్యాల

చికెన్ సెంటర్ యజమానులకు జరిమానా

జన్నారం, మార్చి 15 : మండల కేంద్రంలోని చికెన్ సెంటర్ల వ్యర్థాలను రోడ్డు పక్కన వేసిన వారికి రూ. 500 చొప్పున జరిమానా విధించినట్లు పంచాయతీ కార్యదర్శి రాహుల్ తెలిపారు. మొత్తం 14 దుకాణాలను కలిపి రూ.7వేలు వసూలు చేసినట్లు తెలిపారు.

సెప్టిక్ ట్యాంకర్ యజమానికి జరిమానా

జన్నారం, మార్చి 15 : మండల కేంద్రంలోని పొనకల్ గ్రామ పంచాయతీ పరిధిలో సెప్టిక్ ట్యాంక్ తెచ్చి గ్రామ సమీపంలో వదిలినందుకు ట్యాంకర్ యజమానికి రూ.5వేల జరిమానా విధించినట్లు పంచాయతీ కార్యదర్శి రాహుల్ తెలిపారు. ఇక ముందు గ్రామాల సమీపంలో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను వదలవద్దని యజమానికి హెచ్చరించినట్లు తెలిపారు.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా అటవీశాఖ సూపరింటెండెంట్లు

చెన్నూర్, మార్చి 15: తెలంగాణ అటవీశాఖలో సూపరింటెండెంట్లుగా, మేనేజర్ల హోదాలో పని చేస్తున్న ఉద్యోగులకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా మారుస్తూ గెజిటెడ్ హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై టీఎన్జీవో అటవీశాఖ కేంద్ర ఫోరం అధ్యక్షుడు శ్రీపొన్న మల్లయ్య శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. చెన్నూర్ అటవీశాఖ సబ్ డివిజన్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పొన్న మల్లయ్య పరిపాలనాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వారిని చెన్నూర్ ఎఫ్‌డీవో ఎస్ రమేశ్, అకౌంట్స్ ఆఫీసర్ కేఎస్‌వీ మల్లికార్జున్ రావు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్, చెన్నూర్ యూ నిట్ అధ్యక్షుడు మామి డీ రాజన్న, కార్యదర్శి కుమ్రం అభిషేక్, అటవీశాఖ ఉద్యోగులు అభినందించారు.

క్రీడా స్ఫూర్తితో ఆడాలి

హాజీపూర్, మార్చి 15 : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పునరావాస కాలనీలో మల్లికార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను టాస్‌వేసి ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడా పోటీల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఓడ్డె బాలరాజు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఓడ్డె రాజమౌళి, లగిశెట్టి రాజయ్య, ఓడ్డె శ్రీనివాస్, గోపు లింగన్న, కుంకుమల్లు, నిర్వాహకులు మధుకర్, జీళ్ళ చంద్రశేఖర్, సంతోష్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

జన్నారం, మార్చి 15 : ఉపాధి పనులు చేపడుతున్న ప్రదేశంలో కూలీలకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డీఆర్డీవో కిషన్ సిబ్బంది సూచించారు. మొర్రిగూడ అటవీ ప్రాంతంలో పని ప్రదేశాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అయన వెంట పీవో రవీందర్, విలాస్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. 19 OF 2023
Between:
M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam. ...Disputant
AND
Sky Auto Mobiles & Others ...Opponents
NOTICE
To
O-7 VOJJALA RAJKUMAR, S/o. MARUTHI, H.No.20-619/5-2, Gayathri Nagar, Old Garmilla, Mancherial.
O-8 PEDDAPALLI RAJASHEKAR, S/o. NARSINGA RAO, H.No.4-4-41, Tekula Basthi, Bellampalli, Dist: Mancherial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-APR-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. 445 OF 2022
Between:
M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam. ...Disputant
AND
P.Rajashekar & Others ...Opponents
NOTICE
To
O-1 PEDDAPALLI RAJASHEKAR, S/o. P.NARSINGA RAO, H.No.4-4-41, Tekula Basthi, Bellampalli, Dist:Mancherial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-APR-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR

మావోలపై నిఘా పెట్టాలి

- ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలి రామగుండం సీపీ శ్రీనివాస్

పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

మంచిర్యాల ఏసీసీ, మార్చి 15 : మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల, సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా కృషి చేయాలని, మావోయిస్టులపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ సూచించారు. జైపూర్ మండలం ఎస్‌టీపీపీలో శుక్రవారం మహారాష్ట్ర, రామగుండం పోలీస్ కమిషనరేట్ సరిహద్దు జిల్లాల పోలీసు ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతో పాటు, మద్యం, డబ్బు, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పకడ్బందీ తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, ఎన్‌బీడబ్ల్యూ వారెంట్స్ విషయంలో రాష్ట్రాల పోలీసులు సహకరించుకోవాలని, ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు చర్చించి ఎన్నికలు సజావుగా పూర్తయ్యేలా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై పరస్పరం చేరవేర్చుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో గడ్చిరోలి ఎస్పీ నీలోత్పాల్, మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ గడ్చిరోలి(ఆపరేషన్స్) యతీశ్ దేశ్‌ముఖ్, అహేరి అదనపు ఎస్పీ ఎం రమేశ్, బెజాపూర్ అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) వైభవ్ బ్యాంకర్, భూపాలపల్లి అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) ఎన్ భుజంగ రావు, కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు ఎస్పీ (అడ్మిన్) ఆర్ ప్రభాకర్ రావు, బెజాపూర్ అదనపు ఎస్పీ (అడ్మిన్) చంద్రకాంత్ గవర్న, వోఎస్‌డీ గ్రేహౌండ్స్ జీ దయానంద్, సిరోంచా, నిర్మల్, కాగజ్‌నగర్ ఎస్‌డీపీవోలు సందేశ్ నాయక్, ఏ గంగారెడ్డి, ఏ కరుణాకర్, రామగుండం స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, జైపూర్, మంచిర్యాల, బెల్లంపల్లి ఏసీపీలు వెంకటేశ్వర్లు, ప్రకాశ్, రవి కుమార్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

బెల్లంపల్లి మున్సిపల్ సమావేశం

బెల్లంపల్లి, మార్చి 15 :మున్సిపల్ కార్యాలయ మీటింగ్ హాల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ సమావేశాన్ని నిర్వహించారు. అభివృద్ధి పనులను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. రాబోయే ఎండకాలం దృష్ట్యా పట్టణ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. బోర్‌వెల్ మెటీరియల్ కొనుగోలు, ఇతర ఖర్చులకు కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. దళిత సంఘాల అభ్యర్థన మేరకు కాంటా చౌరస్తాను అంబేద్కర్ చౌరస్తాగా నామకరణం చేసేందుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

భీమారం : పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేక్

చెన్నూర్, మార్చి 15: చెన్నూర్ పట్టణంలో ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా పట్టణంలోని కూరగాయల మార్కెట్, బలిజవాడ, బొక్కలగూడెం, బెస్తవాడ, మహంకాళి వాడల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. వార్డుల్లో సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, కౌన్సిలర్ పోగుల సతీశ్, మున్సిపాలిటీ కమిషనర్ గంగాధర్, కాంగ్రెస్ నాయకులు సుశీల్‌కుమార్, చింతల శ్రీనివాస్, పెద్దింటి శ్రీనివాస్, హిమంత్‌రెడ్డి, భానేశ్, చెన్న వెంకటేశ్, చెన్నూరి రాజేశ్, బొడ్డు రాకేశ్, పబ్బ సంతోష్, బొమ్మ రమేశ్‌రెడ్డి తదితరులున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

భీమారం, మార్చి 15 మండంలోని నేషనల్ హైవే నుంచి రైతు వేదిక వరకు సీసీ రోడ్డు పనులను చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. మండలంలో నీటి ఎద్దడి ఉందని బోర్లు వేయాలని, గ్రామాల్లో సీసీ రోడ్లు వేయాలని మండల నాయకులు పో డెటి రవి వివేక్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు ఎమ్మెల్యే చేపడుతామని హామీ ఇచ్చారు. అనంతరం పో డెటి రవి దంపతుల వివాహ వార్షికోత్సవం కాగా వారి ఇంటికి వెళ్లి శాలువాలతో వివేక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొల్లం శ్రీనివాస్, ఉష్కమల్ల శ్రీనివాస్, కట్కూరి ప్రకాశ్ రెడ్డి, గుండు తిరుపతి, యువజన నాయకులు అర్కల రమేశ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

క్యాతనపల్లి మున్సిపాలిటీలో..

రామకృష్ణాపూర్, మార్చి 15: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు సాయి కుటీర్ ఏరియాలో సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు (గద్దెరాగడి) సాయి కుటీర్‌లో రూ.18.8 లక్షల స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌తో 160 మీటర్ల సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభించారు. 3వ వార్డులో బీ జోన్ పోచమ్మ బస్తీలో లక్ష రూపాయల జనరల్ ఫండ్‌తో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ పొలం సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ కళ, వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్, ఆకుల రాజన్న, మంద సమ్మయ్య, పలిగిరి కనకరాజు, ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

పోషకాహారం ఆవశ్యకతపై ర్యాలీ

మంచిర్యాల అర్బన్, మార్చి 15 : పోషణ్ అభియాన్‌లో భాగంగా పట్టణంలోని అశోక్ రోడ్ సెక్టార్ పరిధిలోని అశోక్ రోడ్-2 అంగన్ వాడీ సెంటర్ ఆధ్వర్యంలో పోషకాహారంపై శుక్ర వారం పోషణ్ ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలీ నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్ రమాదేవి, ఆయా అనిత, గర్భిణులు, తల్లులు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతం..పోషన్ పక్వాడ్‌లో భాగంగా పట్టణంలోని గోపాల్‌వాడ క్యాంటీన్ ఏరియాలో గర్భిణులకు శుక్ర వారం సీమంతాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల మహేశ్ హాజరై పోషకాహారం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్ రమాదేవి, సీవో సరోజ, ఆర్‌పీ అరుణ, కవిత, అంగన్‌వాడీ టీచర్ పద్మజ, మల్లేశ్వరీ, ఎన్ అరుణ, ఎల్ అరుణ, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

తాండూర్, మార్చి 15 : గర్భిణులు, బాలింతలు, పిల్లలు పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూపారాణి అన్నారు. గంపలపల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో ఐసీడీఎస్ అధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అమృత, ఆయా, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ ఇండికేటర్స్ పై శిక్షణ కార్యక్రమం

మంచిర్యాల ఏసీసీ, మార్చి 15: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బొమ్మరిల్లు సమావేశ హాలులో శుక్రవారం జిల్లాలోని ప్రభుత్వ ఆరోగ్య సిబ్బందికి హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లోని హెచ్ఐవీ ఇండికేటర్స్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు మాట్లాడుతూ హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో పొందుపర్చినటువంటి, నాకో, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సూచించినటువంటి 45 కీలక ఇండికేటర్స్‌పైన ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్స్, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్‌వైజర్లు, స్టాఫ్ నర్సులు, డీఈవోలు, ఏఎన్ఎంలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఐవో అనిత, దిశా సిబ్బంది నీలిమ, రమేశ్, సంతోష్, అనిల్, డెమో వెంకటేశ్వర్లు, ఎన్‌హెచ్ఎం డీపీవో ప్రశాంతి ,డీడీఎం ప్రవళిక, జీజీహెచ్ కౌన్సిలర్లు శ్రీనివాస్, నర్మద, నరేందర్ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రమశిక్షణ ఉండాలి

జన్నారం, మార్చి 15 :విద్యార్థులు చదువులో పాటుగా క్రమశిక్షణగా ఉండాలని రాజన్న సిరిసిల్ల డీఆర్డీవో శేషాద్రి సూచించారు. మండలంలోని కలమడుగు గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ నిర్వహించి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించి వీడ్కోలు సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కట్ట రాజమౌళి, జాడి ప్రభాకర్, అజయ్‌కుమార్, రమేశ్, రాజేందర్, మామిడి నర్సయ్య, శ్రీనివాస్, నాగేశ్ పాల్గొన్నారు.

ముత్యంపల్లిలో విద్యార్థుల మానవహారం

కాసిపేట, మార్చి 15 : కాసిపేట మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎన్నికలకు సంబంధించి నినాదాలతో మానవహారం నిర్వహించారు. ఓటు హక్కు బాధ్యతపై, ప్రాముఖ్యతపై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర స్వామి, ఉపాధ్యాయులు పుష్పలత, బండ శాంకరి, పల్లె గోపాల కృష్ణరావు, జ్యోతి, మాధవి లత, అర్చన, సంగీత పాల్గొన్నారు.

పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశానికి విద్యార్థుల ఎంపిక

మంచిర్యాల అర్బన్, మార్చి 15 : జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా 2024-25 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఒకటో తరగతిలో ప్రవేశానికి విద్యార్థులను అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డితో కలిసి డ్రా తీశారు. హాజీపూర్ మండలం పడ్డనపల్లికి చెందిన కాంపల్లి సాయిసహర్ష, కోటపల్లి మండల కేంద్రానికి చెందిన కొంకటి ఆరాధ్య ఎంపికయ్యారని అదనపు కలెక్టర్ తెలిపారు. వెయిటింగ్ లిస్టులో మందమర్రికి చెందిన కాదాసి సుహాన్, చందారానికి చెందిన గోగర్ల సెలెన మహంతి ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాకు రెండు సీట్లు కేటాయించగా, 32 దరఖాస్తులు అందాయని, ఇందులో 26 మంది డ్రా కు ఎంపికవగా, ఆరుగురి దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి నుంచి విద్యార్థిని ఎంపిక

కోటపల్లి, మార్చి 15 : కోటపల్లి మండలకేంద్రానికి చెందిన కొంకటి హేమలత-సుందర్ కుమార్తె ఆరాధ్య హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఒకటవ తరగతి ప్రవేశానికి ఎంపికైంది. ఒకటవ తరగతి ప్రవేశానికి ఇటీవల ఆరాధ్య దరఖాస్తు చేసుకోగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన డ్రాలో ఒకటవ తరగతిలో సీటు సాధించింది.

'పది' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్

నస్పూర్, మార్చి 15 : జిల్లాలో పది పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ బదావత్ సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. జిల్లాలో 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, తెలిపారు. 9,637 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, అవసరమైన సిబ్బందిని నియమించామని తెలిపారు. ప్రతి కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విద్యార్థులు ఉదయం 9 గంటల్లోగా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సందేహాలుంటే హెల్ప్‌లైన్ నంబర్ 70324 63114ను సంప్రదించాలని తెలిపారు.

ప్రజల ఆనందమే పాలకుల ఆనందం

- రాష్ట్ర మంత్రి సీతక్క

మాట్లాడుతున్న మంత్రి సీతక్క

నస్పూర్, మార్చి 15 : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ఫలాలను లబ్ధిదారులకు అందించడం ద్వారా ప్రజలు పొందే సంతోషమే పాలకులకు నిజమైన ఆనందమని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. ఉట్నూర్ లోని కుమ్రం భీం భవన సముదాయంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు బదావత్ సంతోష్, వెంకటేశ్ దోత్రే, రాజర్షిషా, ఆశిష్ సంగ్వాన్, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, ఎస్పీలు జానకీ షర్మిళ, సురేశ్‌కుమార్, ఫోస్ ఆలం, అటవీ శాఖ అధికారులు శివ్ ఆశిష్ సింగ్, ప్రషత్‌బాజీరావు పాటిల్, అదనపు కలెక్టర్లు రాహుల్, దీపక్ తివారీ, ఫైజన్ అహ్మద్, దాసరి వేణు, శ్యామలాదేవి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు కృషి చేయాలన్నారు. పోలీసు అధికారులు ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజలకు అందేలా జవాబుదారీతనంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ బందోబస్తు మధ్య రహదారి సర్వే

లక్షెట్టిపేట, మార్చి 15 : లక్షెట్టిపేట పట్టణంతో పాటు మండలంలో కొద్ది రోజులుగా కొనసాగుతున్న రహదారి సర్వే శుక్రవారం పోలీసు బందోబస్తుతో నిర్వహించారు. మున్సిపాలిటీలోని ఇటిక్యాల వద్ద రహదారి సర్వే చేసేందుకు అధికారులు పోలీసు బందోబస్తు కోరగా, పట్టణ సీఐ నరేందర్, ఎస్ఐ చంద్రకుమార్ సుమారు 30 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. రైతులు అక్కడికి చేరుకునేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. గొడవ చేసేందుకు పూనుకున్నారన్న సమాచారంతో కొందరు రైతులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసినట్లు సమాచారం. పచ్చని పొలాల్లోకి ఇష్టం వచ్చినట్లు వెళ్లి, సర్వే చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తమ పంట పొలాలను రహదారికి ఇచ్చేందుకు ససేమిరా అంటున్నా సర్వే ఆపలేదు.

ఇంటి పన్నులు వసూలు చేయాలి

వేమనపల్లి, మార్చి 15 : గ్రామపంచాయతీల్లో వంద శాతం పన్నులను వసూలు చేయాలని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నీటి ఎద్దడి నివారించాలని, కూలీలందరికీ పని కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీవో బాపురావు, ఏపీవో సత్యప్రసాద్, ఈసీ మధుకర్ పాల్గొన్నారు.

కడెం నీటి పారుదల శాఖ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

చికిత్సపొందుతున్న రాకేశ్

జన్నారం, మార్చి 15 : తోటి అధికారుల వేధింపులు భరించలేక కడెం నీటి పారుదల శాఖ ఉద్యోగి ఆత్యహత్యాయత్నం చేశారు. మంచిర్యాల జిల్లా జన్నారం గ్ర